### హనుమకొండ డీపీఆర్వోగా బండి పల్లవి బాధ్యతల స్వీకరణ!

హన్మకొండ: హన్మకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బండి పల్లవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ని డిపిఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవికి పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI NO. APTELL/ 2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

హనుమకొండ డీపీఆర్వోగా బండి పల్లవి బాధ్యతల స్వీకరణ!

హన్మకొండ: హన్మకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బండి పల్లవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ని డిపిఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవికి పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 272 మంగళవారం 18 ఆగష్టు 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ krk7018@gmail.com పేజీలు :4 రూ॥1/-

## సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం



హైదరాబాద్ సనత్‌నగర్‌లో నిర్మించిన అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రాంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రాహుల్ గాంధీకి ఊరట



ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అత్యున్నత నాయస్థానం సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. ఈ కేసులో తదుపరి విచారణ నివేదికలను అలహాబాద్ హైకోర్టుకు సమర్పించవద్దని దర్యాప్తు సంస్థలైన ఈడీ , సీబీఐ లను సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించింది. అలాగే, ఆగస్టు 20న అలహాబాద్ హైకోర్టులో జరగాల్సిన విచారణను నిలిపివేయాలని (స్టే) ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం దర్యాప్తు సంస్థల తీరుపై కీలక వ్యాఖ్యలు చేసింది. "ఈ విషయం అంత తీవ్రమైనదైతే.. ఇన్నాళ్లు దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం వహించాయి? సుమోటోగా చర్యలు ఎందుకు తీసుకోలేదు?" అని ప్రశ్నించింది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను పాటించకుండా ఎలా ఆదేశాలు ఇస్తారని వ్యాఖ్యానించింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ కర్ణాటకకు చెందిన బిజెపి నేత విఘ్నేష్ శిశిర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గతంలో అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఈడీ, సీబీఐలను హైకోర్టు ఆదేశించింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని కోరారు. పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకు అలహాబాద్ హైకోర్టులోని విచారణను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## సెప్టెంబర్ 1 నుంచి ఆగిపోనున్న ఉచిత పార్థివ వాహన సేవలు




ప్రభుత్వ ఆస్పత్రుల్లో మృతిచెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల వారి మృతదేహాలను ఉచితంగా స్వగ్రామాలు, ఇళ్లకు తరలించే పార్థివ వాహన సేవలు సెప్టెంబర్ 1 నుంచి నిలిచిపోయే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఈ సేవలు నిలిచిపోతే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. 2లో

## ఉజ్జయిని నాగచంద్రేశ్వర

# ఆలయంలో తొక్కిసలాట

## 13 మంది భక్తులకు గాయాలు!



బీహార్‌లోని లఖిసరాయ్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. అశోక్ ధామ్ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా.. కొందరికి గాయాలయ్యాయి. గాయపడిన వారికి.. ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. శ్రావణ సోమవారం కావడంతో ఒక్కసారిగా భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. అశోక్ ధామ్ ఆలయం దగ్గర.. ఉదయాన్నే భారీ రద్దీ నెలకొంది. దాదాపు 50 వేల మంది భక్తులు తరలివచ్చినట్లు తెలుస్తోంది. 2లో



## బండారు పల్లి రహదారిలో పచ్చని స్వాగత వనంతో కలకలలాడుతోంది.

### ప్రతి ఒక్కరు రహదారుల ఇరువై పుల మొక్కలు నాటి పచ్చని వాతావరణం కల్పించాలి.

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17: (ప్రజా గళం): బోధన్ మండలం బండారు పల్లి గ్రామానికి వెళ్లే రహ దారి పచ్చదనంతో ఆకట్టుకుంటోంది.రోడ్డుకు ఇరువై పులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి భారీ వృక్షాలుగా మారడంతో ఆ మార్గం పచ్చని స్వాగత వనాన్ని తలపి స్తోంది.ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్న ఈ పచ్చని వాతావరణం గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.మొక్కలను సంరక్షిస్తూ మరింత పచ్చదనం పెంపొందిస్తే రహదారి మరింత అందంగా మారుతుంద ని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ రహదారి పొడుగున ఉన్న పచ్చని వృక్షల మాదిరిగానే,నియోజక వర్గంలోని ప్రతి మండలంలో గ్రామాలలో రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటి భారీ వృక్షలతో,పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి.

నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెడతాం.
వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి.
సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి.



2లో

## పేదల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.

కళ్యాణ లక్ష్మీ చెక్ తో పాటు తులం బంగారం తక్షణమే ఇవ్వాలి.
ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది.
మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలే అందుకు నిదర్శనం.
మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



2లో

నిజామాబాద్ ఆగస్టు 17 (ప్రజాగళం ప్రతినిధి ): నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆక్షేపించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వశీ కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి తహసీల్దార్ కు అందజేశారు.

ప్రతి అక్షరం... ప్రజాగళం ప్రజల పక్షం....
తెలుగు దినపత్రిక

మంగళవారం
16 -08-2026

## సంపాదకీయం

# బహుళత్వమే భారతదేశ గొప్పతనం?

తాను సర్దార్ పటేల్ విద్యాలయ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసంగించాల్సి ఉంది, అయితే ఆ అవకాశం లభించలేదు. ఈ ప్రతిష్టాత్మక పాఠశాల ప్రగతిశీల విద్యా వ్యవస్థకు చేసిన కృషి పట్ల తనకు ఎంతో గౌరవం ఉంది, ఆహ్వానం అందుకోవడం గొప్ప గౌరవంగా భావించాను. అయితే అక్కడ ప్రసంగించలేకపోవడమే బహుళత్వం ఇప్పటికీ ఎందుకు కీలకమో మరింత స్పష్టం చేస్తోంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వైవిధ్యభరితమైన, సమగ్రంగా బహుళత్వం కలిగిన సమాజం. అనేక మతాలు, భాషలు, కులాలు, తెగలు, సంఘాలు, ఆచారాలు, జీవన విధానాలకు నిలయం, ఈ వైవిధ్యం మన నిత్య జీవనంలో అల్లుకుపోయింది. చాలా భారతీయ కుటుంబాలు రెండు, మూడు భాషలను అలవోకగా మాట్లాడతాయి, పంజాబ్, సింధ్, గుజరాత్, మరాఠా, ద్రావిడ, ఉత్కళ, బంగ ప్రాంతాలను ఒకే చరణంలో స్మరించే జాతీయ గీతమే ఈ బహుళత్వానికి నిదర్శనం.

ఇంత విభిన్నత ఉన్నప్పటికీ భారతదేశం ఏకమైన దేశంగా ఎలా నిలబడిందనే ప్రశ్నకు సమాధానం స్వాతంత్ర్యానంతరం గణతంత్రాన్ని రూపొందించిన ఆలోచనలోనే ఉంది. ప్రజల బహుళత్వ దృక్పథం, మతం, కులం, భాషతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడిని సమానంగా చూసే ప్రజాస్వామిక రాజ్యం అనే రెండు సూత్రాలపై ఇది ఆధారపడి ఉంది, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధత ద్వారా ఇవి రాజ్యాంగంలో సంస్థాగత రూపం పొందాయి. బహుళత్వం కేవలం వివిధ సమాజాల సహజీవనం మాత్రమే కాదు, అది ఒక రాజకీయ, నైతిక నిబద్ధత. ప్రతి పౌరుడికి హక్కులు, సమాన గౌరవం, సమాన అవకాశాలు లభించేలా చూడటం, ఏ ఒక్క గుర్తింపుకూ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకపోవడమే ఈ నిబద్ధత సారాంశం. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక ఉద్యమాల్లో ఒకటైన భారత స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతాలు, మతాలు, కులాలు, వర్గాలకు అతీతంగా ప్రజలను ఏకం చేసింది. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామిక పౌరసత్వంపై ఆధారపడిన భారత దృక్పథాన్ని ఆ ఉద్యమం రూపొందించింది, చివరకు రాజ్యాంగ ప్రవేశికలో పరిపూర్ణ రూపం పొందాయి.

1947 దేశ విభజన భూభాగాన్ని విభజించినా వైవిధ్యాన్ని తొలగించలేకపోయింది, మతపరమైన బహుళత్వం భారత సామాజిక సంక్లిష్టతలో ఒక కోణం మాత్రమే, భాష, కులం, జాతి, ప్రాంతం వంటి వ్యత్యాసాలు కొనసాగాయి. సాంస్కృతిక, సామాజిక ఏకరూపతను వెతకడం కంటే, అందరికీ సమానంగా చెందిన ప్రజాస్వామిక గణతంత్రాన్ని నిర్మించే సవాలును రాజ్యాంగ నిర్మాతలు స్వీకరించారు. అప్పటి ఐరోపా భావనలకు భిన్నంగా, సారూప్యత లేకుండా కేవలం సమాన పౌరసత్వం ద్వారానే ఒక రాజకీయ సమాజంగా నిలబడవచ్చని భారత్ నిరూపించింది.

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తూ, పౌరసత్వాన్ని మతపరంగా కాక పౌరపరంగా నిర్వచించింది. అనేకసార్లు సవరణలకు గురైనా రాజ్యాంగం మౌలిక నిర్మాణం చెక్కుచెదరలేదు. 1975–77 ఎమర్జెన్సీ సమయంలో కూడా రాజ్యాంగం నిలదొక్కుకుంది.

లౌకికవాదం ఈ రాజ్యాంగ దృక్పథంలో అంతర్భాగం, భారత లౌకికవాదం మతం–రాజ్యం మధ్య పూర్తి విభజనను కాక, అన్ని మతాలకూ సమాన గౌరవం, రక్షణ కల్పించే విధానాన్ని సూచిస్తుంది. అయితే ఈ ఆదర్శం పరిపూర్ణంగా ఎన్నడూ సాకారం కాలేదు, లోతైన సామాజిక, ఆర్థిక అసమానతలు రాజ్యాంగం ఆశించిన సమ్మిళిత సమాజ నిర్మాణాన్ని ఇప్పటికీ సవాలు చేస్తున్నాయి. అఖిల భారత సర్వీసులు జాతీయ సమైక్యతను బలోపేతం చేసేలా రూపొందించారు, రాజస్థాన్ నుంచి వచ్చిన అధికారి తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లేదా అస్సాంలో సేవలందించే అవకాశం ఉంది. సమర్థంగా సేవలందించాలంటే స్థానిక భాషలు నేర్చుకుని, స్థానిక సంస్కృతిని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. వేర్వేరు చారిత్రక, జాతిపరమైన గుర్తింపులున్న సైనిక రెజిమెంట్లు దేశమంతటా సేవలందించడం ద్వారా జాతీయ సేవ ప్రాంతీయ, సాంస్కృతిక హద్దులకు అతీతమైనదని రుజువు చేస్తాయి. పేదరికం, తీవ్ర అసమానతలు, అపారమైన మత, భాషా, కుల, జాతి వైవిధ్యంతో భారతదేశం ప్రజాస్వామ్యాన్ని కొనసాగించే అవకాశం మరీ తక్కువగా కనిపించింది. అయినప్పటికీ దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్నికవుతూ, తిరిగి ఎన్నికవుతూ, ఓడిపోతూ వస్తున్నాయి, న్యాయస్థానాలు పనిచేస్తూనే ఉన్నాయి, రాజకీయ పార్టీలు పోటీపడుతూనే ఉన్నాయి, లక్షలాది మంది పౌరులు ఎన్నికల్లో పాల్గొంటూనే ఉన్నారు. భారత సమాఖ్య నిర్మాణం దేశ ప్రాంతీయ, భాషా, సాంస్కృతిక వైవిధ్యానికి గుర్తింపు, గొంతు ఇచ్చింది. జాతీయ ఐక్యతను ప్రాంతీయ, రాష్ట్ర స్వయంప్రతిపత్తితో సమతుల్యం చేయాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు, సమాఖ్యవాదం కేవలం పరిపాలనా ఏర్పాటు మాత్రమే కాదు, అది భారత వైవిధ్యానికి రాజకీయ గుర్తింపు. సమాఖ్యవాదం, బహుళత్వం చేతికి చేయి కలిపి నడుస్తాయి, ఏకరూపతను డిమాండ్ చేయకుండానే భారత్ ఐక్యంగా ఉండటానికి ఇవి తోడ్పడ్డాయి. నేడు మెజారిటీవాద రాజకీయాల పెరుగుదల నుంచి అత్యంత తీవ్రమైన పరీక్షను ఎదుర్కొంటోంది. భారతదేశాన్ని ఒక వైవిధ్యభరిత గణతంత్రంగా కాక, ఒకే మతపరమైన గుర్తింపుతో నిర్వచించే దేశంగా ఇప్పుడు తిరిగి ఊహిస్తున్నారు, వైవిధ్యం, బహుళత్వం జాతీయ ఐక్యతకు పునాదిగా కాక అడ్డంకిగా చిత్రీకరించబడుతున్నాయి. ఇది భారతదేశపు రాజ్యాంగ దృక్పథం నుంచి తీవ్రమైన వైదొలగడమే.

బహుళత్వం ప్రతి పౌరుడికి సమాన గౌరవం, రాజకీయ సమాజంలో సమాన సభ్యత్వం కల్పించే సూత్రంపై ఆధారపడి ఉంటుంది. మెజారిటీవాదం మాత్రం మెజారిటీ గుర్తింపుకు ప్రాధాన్యత ఇచ్చి, క్రమంగా దానినే జాతిగా నిర్వచించే లక్షణంగా మారుస్తుంది. రాజ్యాంగ హక్కులు అధికారికంగా చెక్కుచెదరకుండా ఉన్నా, కొందరు పౌరులు ఇతరుల కంటే సహజంగా ఎక్కువ చెందినవారని భావించడం మొదలైతే, సమాన పౌరసత్వ భావన క్రమంగా బలహీనపడుతుంది. నేటి రాజకీయ చర్చ జాతీయ ఐక్యతను సాంస్కృతిక ఏకరూపతతో సమానం చేస్తోంది, భిన్నాభిప్రాయాన్ని, వ్యత్యాసాన్ని అనుమానంతో చూస్తోంది. జాతీయవాదం ఒకే మతం, ఒకే భాష లేదా ఒకే సంస్కృతితో సమానార్థకమైనప్పుడు అది సులభంగా మెజారిటీవాదంలోకి జారిపోతుంది. కొన్ని వర్గాలను దేశ యజమానులుగా, మరికొందరిని తమ విధేయతను నిరూపించుకోవాల్సిన వారిగా చూసే ధోరణి ఏర్పడుతుంది. కేవలం క్రమం తప్పకుండా ఎన్నికలు జరగడం ప్రజాస్వామ్యానికి సరిపోదు. నిజమైన రాజకీయ పోటీ, ప్రజా చర్చ ద్వారా ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చగల అవకాశం ఉండాలి. సంఖ్యాపరమైన మతపరమైన మెజారిటీని శాశ్వత రాజకీయ మెజారిటీగా మార్చే ప్రయత్నమే మెజారిటీవాద రాజకీయాల సమస్య అని, దీనివల్ల ఎన్నికల విజయం ప్రభుత్వ పనితీరుపై కాక గుర్తింపుపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. అధికార మార్పిడి అవకాశం సన్నగిల్లితే, ఎన్నికలు జరుగుతున్నా వాటి ప్రజాస్వామిక అర్థం క్రమంగా క్షీణిస్తుంది. రాజకీయ, పరిపాలనా అధికారం కేంద్రం వద్ద మరింతగా కేంద్రీకృతమవుతున్న కొద్దీ, భారతదేశం చారిత్రకంగా తన వైవిధ్యాన్ని కలుపుకుపోయిన ప్రధాన యంత్రాంగాల్లో ఒకటైన సమాఖ్యవాదం బలహీనపడుతోంది. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటివరకు రాజకీయ నిరసన భారత ప్రజాస్వామ్యంలో అంతర్భాగంగా ఉంది, ప్రజా ఉద్యమాలు హక్కులను విస్తరించాయి, పౌరసత్వాన్ని బలోపేతం చేసాయి, ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచాయి. శాంతియుత నిరసన ప్రజాస్వామ్యంలో బలహీనతకు సంకేతం కాదు, అది ప్రజాస్వామ్యం తనను తాను పునరుజ్జీవింపజేసుకునే మార్గాల్లో ఒకటి. ఓటు హక్కుతో పాటు ప్రశ్నించే, విమర్శించే, చర్చించే, శాంతియుతంగా అసమ్మతి తెలిపే హక్కును కూడా రాజ్యాంగం కాపాడుతుంది భారత్‌ను బహుళత్వ సమాజంగా చూసే రాజ్యాంగ దృక్పథానికి, ఏకరూపత, బలమైన కేంద్రీకరణ, మెజారిటీవాద భావనలను కోరుకునే ప్రత్యామ్నాయ దృక్పథానికి మధ్య పోరాటమే నేటి భారత రాజకీయాల గుండె మీద ఉంది. వైవిధ్యాన్ని తొలగించకుండా, గుర్తించి కలుపుకుపోవడం ద్వారానే భారత్ ఐక్యంగా నిలిచింది.. సమీకరణ కంటే ప్రాతినిధ్యంపై, ఏకరూపత కంటే రాజ్యాంగ, రాజకీయ సమ్మిళితత్వంపై ఆధారపడటమే భారత్ విజయ రహస్యం..

## ఉజ్జయిని నాగచంద్రేశ్వర ఆలయంలో తొక్కిసలాట

ఉదయం పూట ఓ విద్యుత్ స్తంభం కూలిపోయింది. కరెంట్ షాక్ కొడుతోందన్న పుకారు క్షణాల్లో వ్యాపించింది. దీంతో భక్తుల్లో ఆందోళన మొదలైంది. బ్యారికేడ్లు కుప్పకూలాయి. జనం ఒకరిపై ఒకరు పడిపోయారు. ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే. క్షతగాత్రులను లఖిసరాయ్ సదర్ ఆసుపత్రికి తరలించారు. రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేసినా.. ఊహించని విధంగా జనం పోటెత్తారని అధికారులు చెబుతున్నారు. 2019లోనూ ఇక్కడ ఇలాంటి ప్రమాదమే జరిగింది.

నాగచంద్రేశ్వర ఆలయం మధ్యప్రదేశ్ ఉజ్జయినిలోని మహాకాళేశ్వర ఆలయ ప్రాంగణంలోని నాగచంద్రేశ్వర ఆలయం దగ్గర కూడా తొక్కిసలాట జరిగింది. నాగపంచమి కావడంతో ఏడాదికి ఒకసారి తెరిచే ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. బ్యారికేడ్లలో కరెంట్ ఉందన్న పుకారుతో తొక్కిసలాట చెలరేగింది. దాదాపు 13 మంది భక్తులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ తొక్కిసలాటతో ఆలయ దర్శనాన్ని కొద్దిసేపు నిలిపివేశారు. ఒకే రకమైన పుకారు.. రెండు రాష్ట్రాల్లో భక్తుల ప్రాణాలు తీసింది. లఖిసరాయ్ ప్రమాదంపై విచారణకు ఆదేశించారు. ఈ రెండు తొక్కిసలాట ఘటనలు చూశాక.. ఆలయాల దగ్గర రద్దీ నియంత్రణ మరోసారి ప్రశ్నార్థకమైంది.

# కావేరీ జలాల వివాదంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

సుదీర్ఘకాలంగా నలుగుతున్న కావేరీ నదీ జలాల పంపిణీ వివాదంపై అత్యున్నత నాయస్థానం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇచ్చే ఆదేశాలను కర్ణాటక ప్రభుత్వం కచ్చితంగా పాటించి తీరాల్సిందేనని తేల్చిచెప్పింది. తమిళనాడుకు నీటి విడుదల, ప్రస్తుత నీటి లభ్యత మరియు డ్యామ్‌ల నిల్వలపై సమగ్ర స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని కావేరీ అథారిటీని ధర్మాసనం ఆదేశించింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆగస్టు 12, 13 తేదీల నుంచి 15 రోజుల పాటు రోజుకు 12,000 క్యూసెక్కుల నీటిని తమిళనాడుకు విడుదల చేయాలని సిడబ్ల్యూఎంఏ ఆదేశించిన నేపథ్యంలో ఇరు రాష్ట్రాల సీనియర్ న్యాయవాదుల వాదనలు కోర్టు వింది.

తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కర్ణాటక జలాశయాల్లో 76 శాతం నీటి నిల్వ ఉన్నప్పటికీ, తమిళనాడుకు రావాల్సిన 64 టీఎంసీలకు గాను కేవలం 14 టీఎంసీలు మాత్రమే అందించారని తెలిపారు. దీనివల్ల రైతులకు సాగునీరు అందించలేకపోతున్నామని, దామాషా ప్రకారం దక్కాల్సిన నీటిని వెంటనే విడుదల చేసేలా ఆదేశించాలని కోరారు. కర్ణాటక తరఫున ప్రతినిధి శ్యామ్ దివాన్ వాదిస్తూ.. కావేరీ పరివాహక ప్రాంతంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ, సిడబ్ల్యూఎంఏ ఆదేశాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు 17న (నేడు) ఉదయం 8 గంటల సమయానికి బిలిగుండులు వద్ద ప్రవాహం 12,607 క్యూసెక్కులకు చేరి నిబంధనల స్థాయిని దాటిందని, తమిళనాడు ఆరోపిస్తున్నట్లు ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ప్రస్తుతం తమిళనాడుకు నీటి ప్రవాహం తగినంతగానే అందుతున్నందున తక్షణమే ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం లేదని భావించింది.

అయితే, సిడబ్ల్యూఎంఏ ఆదేశాల అమలును కర్ణాటక యథాతథంగా కొనసాగించాలని తేల్చిచెప్పింది. ఇరు రాష్ట్రాల నీటి నిల్వలు, వర్షపాతం, హైడ్రోలాజికల్ డేటాతో సమగ్ర కౌంటర్ దాఖలు చేయాలని సూచిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 24కి వాయిదా వేసింది.

## సెప్టెంబర్ 1 నుంచి ఆగిపోనున్న ఉచిత పార్థివ వాహన సేవలు

దీంతో సేవలను నిరంతరంగా కొనసాగించడం కష్టంగా మారిందని నిర్వాహకులు చెబుతున్నారు.నిధుల విడుదలపై నిర్వహణ సంస్థ అధికారులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సేవలను నిలిపివేయనున్నట్లు నిర్వహణ సంస్థ ప్రభుత్వం దృష్టికి ఒక నెల ముందస్తు నోటీసు ఇచ్చినట్లు సమాచారం. దీంతో సెప్టెంబర్ 1 నుంచి పార్థివ వాహన సేవలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నా ఇదే తరహాలో 108, 102 అత్యవసర సేవల నిర్వహణకు సంబంధించిన నిధుల విడుదలలోనూ జాప్యం జరుగుతున్నట్లు ఉద్యోగులు, అధికారులు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ సేవల నిర్వహణ కూడా భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న పార్థివ వాహన సేవలను కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఆప్తులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబాలు ప్రైవేట్ అంబులెన్స్‌లకు భారీ మొత్తాలు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి సేవలను కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు సీఎం చేతుల మీదుగా హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ.

### గౌడ సోదరులు,గీతా కార్మికులు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజవంతం చేయాలి.
### బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపు.

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17: (ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా అలాగే బోధన్ డివిజన్ కల్లుగీత కార్మికులకులు,గౌడ సోదరులు ఈ నెల 18న మంగళ వారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ మీద బహుజన విప్లవకారుడు,పోరాటయోధుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గౌడ సోదరులు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాల ని బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా అయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజి పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గౌడ సోదరులు ఈ కార్యక్ర మానికి విచ్చేసి విజయవంతం చేయాలని అయన కోరారు.తెలంగాణ వచ్చిన పదేళ్ల కాలం నుండి రాష్ట్ర వ్యాప్త గౌడ సోదరులు,గీతా కార్మికులు హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద పాపన్న గౌడ్ విగ్రహం ఉండాలని ప్రభుత్వాలకు విన్నవించడం జరిగింది అని,ఇప్పుడు మన కళ,కోరిక నెరవేరబోతున్న సమయంలో ఆ కార్య క్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యతమనంద రిపై ఉన్నదని అన్నారు.తెలంగాణ టాడీ ట్యాపర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ యం.చంద్రశేఖర్ గౌడ్ ఆదేశాల ప్రకారం కార్యక్రమానికి అందరు పెద్ద ఎత్తునత రలిరావాలని పి.గంగాధర్ గౌడ్ కోరారు.



# పేదల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం...

పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా “ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?” అని ఆయన ప్రశ్నించారు.వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది,ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 4,500 మందితో కలిపి దాదాపు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే” అని విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని, ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు. నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని వేముల ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు. పేదల హక్కులు అడిగితే లాఠీచార్జ్ చేయడం సరికాదని, కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టారని వేముల అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి. కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలన్నారు. పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
మంగళవారం
16-08-2026

## నాగుల పంచమి సందర్భంగా ఇందూరు గోసేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత గోపాల పంపిణీ.

"జై గోమాత" నామస్మరణతో ఘనంగా నాగుల పంచమి వేడుకలు
- భక్తులకు ఉచిత ఆవు పాలు పంపిణీ.



నిజామాబాద్ సిటీ, ఆగస్టు 17, ప్రజాగళం: నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సోమవారం బొబ్బిలి వీధి చీర్ హనుమాన్ ఆలయం ప్రాంగణంలో ఇందూరు గోసేవ సమితి సహకారంతో ఉచిత ఆవు పాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి రామ కృష్ణ దంపతులు జై గోమాత జై జై గోమాత నామ స్మరణ చేస్తూ మహిళలకు భక్తులకు పాలు పంపిణీ చేసి ప్రారంభించారు.నాగుల పంచమి పర్వదినం అందరికి శుభ లాభాలు సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరారు. సుమారు 30 లీటర్ల పాలు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని నాగ దేవత రాజ రాజేశ్వర స్వామి చీర్ హనుమాన్ మహా సింధూరం గణపతి లకు ప్రత్యేక పూజలు చేసి మహా హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్ బొబ్బిలి నర్సయ్య వేద పండితులు బ్రహ్మ శ్రీ జనగామ చంద్రశేఖర శర్మ కృష్ణ ఇప్పకాయల ప్రసాద్ భారీగా మహిళ భక్తులు తరలివచ్చి ఆవు పాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా.

ప్రజావాణికి 80 ఫిర్యాదులు



నిజామాబాద్, ఆగస్టు 17 (ప్రజా గళం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోధన్ లో భక్తి శ్రద్దలతో ఘనంగా నాగ పంచమి,గరుడ పంచమి వేడుకలు.ఆలయంలో ప్రత్యేక పూజలు...



బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17: (ప్రజా గళం) బోధన్ పట్టణంలోని 15వ వార్డులోగల ఏక చక్రేశ్వర నగర్ లో వెలసిన సంతాన నాగమ్మ ఆలయంలో సోమ వారం నాగ పంచమి,గరుడ పంచమి వేడుకలు భక్తిశ్ర ద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా,ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చా రు.భక్తులు పుట్టలో పాలు పోసి,నాగదేవతకు నైవేద్యా లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులు,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ప్రత్యేక పూజ ల్లో పాల్గొని సంతాన నాగమ్మ ఆశీస్సులు పొందారు. వీరితోపాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మోబిన్,అజర్,లక్ష్మి కుమారుడు మున్నాలు,కాంగ్రెస్ కౌన్సిలర్ ఆదినారాయణ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఆర్ దేశాయ్, ఉపాధ్యక్షు లు విద్యాసాగర్, వీడీసీ అధ్యక్షులు గంగా ధర్ రావు పట్వారి పాల్గొన్నారు.అనంతరం అతిథుల వారి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ తూ ము పద్మవతి శరత్ రెడ్డి ప్రజలకు నాగ పంచమి,గరుడ పంచమి శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ వ్యవస్థాప కులు వార్డ్ కౌన్సిలర్ గుమ్మల అశోక్ రెడ్డి మాట్లాడు తూ..భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసిన ట్లు తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథుల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రవి,రాజు,గణేష్,నారాయణ, సాయిరెడ్డి,నవీన్, సుభాష్, తానాజీ,మేరాజ్ తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# బోధన్- నిజామాబాద్..

# ప్రధాన రహదారిపై గుంతలు







**పొంచి ఉన్న ప్రమాదం.**



ఇదే పరిస్థితి ఎడపల్లి–మంగళ్‌పాడ్,కుర్నాపల్లి వెళ్ళు రోడ్లపై భారీ గుంతలు.
ప్రమాదాలు ఎదుర్కొంటున్న వాహనదారులు.
చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు.
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు,వాహనదారులు.

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17: (ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండల కేంద్రం నుంచి మంగళ్‌పాడ్,కుర్నాపల్లి గ్రామా ల మీదుగా వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.ఈ రహదారి పై ప్రమాదం పొంచి ఉంద ని ప్రజలు తెలిపారు.ఎడపల్లి గ్రామం నుండి కుర్నాపల్లి గ్రామం వరకు రహదారిపై అడుగడుగునా భారీ గుంత లు ఏర్పడి,వర్షం కురిసిన సమయంలో అవి నీటితో నిండిపోవడంతో గుంతలలోతు తెలియక వాహనదా రులు ప్రమాదాలకు గురవుతున్నారు.రహదారి మీదు గా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళలో ప్రమాదంకు గురయ్యే పరిస్థితి నెలకొంది అని వాహదారులు వాపో తున్నారు.సంబంధిత అధికారులు చోద్యం చూస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందని మండిపడుతున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారి దెబ్బతినడంతో వాహనాలను నెమ్మదిగా నడపాల్సి వస్తుండటంతో ప్రయాణ సమ యం కూడా పెరుగుతోంది.రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.

మంగళ్‌పాడ్, కుర్నాపల్లి గ్రామాలకు రాకపోకలకు ఈ రహదారి ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు,రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు,వాహనదారు లు దీనిపై ప్రయాణిస్తున్నారు. రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారడంతో అత్యవ సర పనుల కోసం వెళ్లే ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడపల్లి మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లు గుంతల మయంగా మారాయని ప్రజలు తెలిపారు. అలాగే బోధన్ –నిజామాబాద్ ప్రధాన రహదారి పొడుగునా ప్రమాదాలు పొంచి ఉన్నాయి.గుంతల్లో నీళ్లు నిండి అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతు న్నారు.రోడ్లపైనే వర్షపు నీరు నిలిచి చెరువులు, కాలువలను తలపిస్తున్నాయి.బోధన్– నిజామాబాద్ ప్రధాన రహదారి వెడల్పు కూడా సక్రమం గా జరుగకపో వడం వల్ల పలు చోట్ల యాక్సిడెంట్ లు జరిగి మృత్యువు పాలవుతున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు.నిత్యం జిల్లా అధికారులు,ప్రజా ప్రతిని ధులు,రాకపోకలు సాగిస్తున్నా వారికి కనిపించడం లేదా అంటూ వాహనదా రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నామమాత్రపు ప్యాచ్ వర్క్ చేయించి అధికా రులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నా రు.రోడ్లపై ఏర్పడిన గుంతలు మరమ్మత్తులు చేపట్టాల ని,అలాగే రోడ్లపై పై నిలుస్తున్న నీరు నిలవకుండా చర్య లు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి.

నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెడతాం.
వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి.
సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి.



నిజామాబాద్, ఆగస్టు 17 (ప్రజాగళం ప్రతినిధి ) ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ చాంబర్ లో సోమవారం ఆయన కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను గుర్తించి, విద్యార్థులు సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా తాగునీరు, టాయిలెట్స్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, నూటికి నూరు శాతం పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విషయమై ఉన్నతాధికారులను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారు. అయితే పనులను పూర్తి చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని హితవు పలికారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం వీబీజీరాంజీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని, నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంలను వేగవంతంగా కుట్టించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్న బడులలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బోధకులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా కృషి చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మంది నుండి ఏమేరకు బకాయిలు రాబట్టగలిగారు, ఇంకా ఎంత మంది సీ.ఎం.ఆర్ కు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు సముఖంగా ఉన్నారు తదితర వివరాలను ఆరా తీశారు. బకాయిలు చెల్లించని మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా రోజువారీగా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ ఇంటింటి చెత్తను వెంటదివెంట తరలించేందుకు వీలుగా డంపింగ్ యార్డ్ మల్టిపుల్ పాయింట్స్ ను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీ.ఈ.ఓ అశోక్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

